నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 4 ఆగస్టు 2025 పేజీలు 8


# మీకేమన్నా సమస్యలున్నాయా...!

**ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే పలకరింపు : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి వార్డ్ వాచ్**





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): అమ్మా అంతా బాగున్నారా... మీరు ఏమైనా సమస్యలు ఎదుర్కుంటున్నారా.. మీ సమస్యలు నేరుగా నాకు చెప్పండి అవి తెలుసుకోవడానికే మీ ముందుకు వచ్చా అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటింటికి వె ళ్ళి పలకరించడం అంద రినీ ముగ్ధులను చేసింది. ఆదివారం ఉదయం నుండే ఒక్కసారిగా ఎమ్మెల్యే మున్సిపల్ పరిధిలోని 6,7,8,9 వార్డుల్లో పర్యటించారు. ముందుగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజి పనులను పరిశీలించిన ఆయన స్థానిక ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా పిలవకముందే ఎమ్మెల్యే తమ ఇంటి ముందుకు వచ్చి మాట్లాడి సమస్యల గురించి ఆరాతీయడం స్థానిక ప్రజలకు కొత్తగా అనిపించింది. గతంలో ఇలాంటి పరిస్థితిని చూడని ప్రజలు ఎమ్మెల్యే వీర్లపల్లి పనితీరుపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఆయా కాలనీలలో ఎమ్మెల్యే నేరుగా ప్రజలను కలుసుకున్న సమయంలో ఎక్కువగా విద్యుత్, లోఓల్టేజి సమస్యలు, రహదారులు, డ్రైనేజి కాలువలు వంటివి ఆయన దృష్టికి వచ్చాయి. సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రజల ముందే అధికారులకు వాటి పరిష్కార మార్గాల గురించి మాట్లాడి ఆదేశాలివ్వడంతో వారి సంతోషానికి అవదులు లేకుండా పోయింది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే గా గెలుపొందక ముందు కూడా ప్రతిపక్ష నాయకుడిగా వీర్లపల్లి శంకర్ గ్రామాలలో, పట్టణంలోని కాలనీల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్న సంఘటనలు ఉన్నాయి. అందరు రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా అధికారంలోనికి వచ్చిన తరువాత కూడా ప్రజా శ్రేయస్సే ముఖ్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేను చూస్తునన్నామని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.


**చత్రపతి శివాజీ మహారాజును**

# ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 3) మహారాజ్ చత్రపతి శివాజీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడవాలని రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచందర్రావు అన్నారు. ఆదివారం రోజున శంకర్పల్లి మండలం గోపులారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాజీ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే రత్నం, జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్ప ధైర్యశాలి శివాజీ మహారాజ్ అని అన్నారు. మొగలుల దాడిలో హిందూ మతం అంతరించిపోకుండా శివాజీ మహారాజ్ మొగులులను అంత మొందించాడని తెలిపారు. దేశంలో ప్రతి గ్రామాన శివాజీ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసి ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరయాలని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే భారతదేశాన్ని సంపన్న దేశంగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వికసిత్ భారత్ లో భాగంగా వంతెనలకు రూ. 383 కోట్లు, మరుగుదొడ్లకు రూ.31.27 కోట్లు కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ఖర్చు పెడుతుందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా పేదలకు ఇచ్చే బియ్యంలో రాష్ట్ర వాటా కంటే కేంద్ర ప్రభుత్వం వాటాను ఎక్కువ అని తెలిపారు. పీఎం కిసాన్ యోజన పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా రూ. 6000 అందిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమని అన్నారు. రెండు దశాబ్దాల పసుపు బోర్డు కలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెరవేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా అధ్యక్షుడు మహేందర్, రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాములు గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వాసుదేవ్, చేవెళ్ల మండల అధ్యక్షుడు శ్రీకాంత్, శంకర్పల్లి మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ, మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# జనహిత పాదయాత్ర సక్సెస్‌ను తట్టుకోలేకే బిఆర్ఎస్ నాయకుల విమర్శలు

**పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ పరశురామ్ రెడ్డి**



పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 03). జనహిత పాదయాత్ర కార్యక్రమం సక్సెస్ అవ్వడంతో బిఆర్ ఎస్ నాయకులు తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ పరశురామ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా హితం కోసం ప్రభుత్వం లో ఉన్న కుడా ప్రజలతో మమేకం కావాలని ప్రభుత్వంలో ఉన్న పార్టీ ప్రజల కోసం ప్రజా పాలనే లక్ష్యంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేపట్టిన జనహిత పాదయాత్ర లో ముఖ్య అతిథిగా ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక నియోజకవర్గంలో 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించాలని నిశ్చయించి ఎమ్మెల్యే డాక్టర్.టి.రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో పరిగి నియోజకవర్గంలో రంగాపూర్ నుండి పరిగి వరకు చేసి స్వతహాగా వేలాదిమంది ప్రజలు తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేశారని పేర్కొన్నారు. పది కిలోమీటర్ల పాదయాత్రలో ఎంతోమంది పేదలను కలిశారని వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడితెలుసుకున్నారని తెలిపారు. మిగతా 3లో

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణం

**కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి**



శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు03) ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణం అని తూముకుంట పురపాలక సంఘం కమిషనర్ ఎం. ఎన్.ఆర్ జ్యోతి అన్నారు. తూముకుంట మున్సిపాలిటీ లో రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన అర్షద్ అహ్మద్ సాధారణ బదిలీపై జల్ పల్లి మున్సిపాలిటీకి బదిలీ కాగా ఆదివారం కమిషనర్ జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సందర్భంగా కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ... అంకిత భావంతో పనిచేస్తే ఎక్కడ ఉన్న ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని అన్నారు.రెవెన్యూ ఆఫీసర్ అర్షద్ అహ్మద్ మాట్లాడుతూ..... నాకు ఎంతో గాను సహకరించిన కార్యాలయ అధికారులు, రెవెన్యూ విభాగంలోని వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మరియు ఆపరేటర్లు అందరికీ నా కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంధుత్వం కన్నా గొప్పది స్నేహం ఒక్కటే

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు0 3) : బంధుత్వం కన్నా గొప్పది స్నేహం ఒక్కటేనని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమత బేధం చూడనిది పేద, ధనిక, బేదం లేనిది బంధుత్వం కన్నా గొప్పది స్నేహం ఒక్కటేనని ఆయన తెలిపారు.స్నేహితుల బంధం చాలా విలువైనదని కష్టసుఖాల్లో తోడుండే వాడే స్నేహితులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, పర్వత్ రెడ్డి, కేశవులు, రాజేష్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి,జగన్ గౌడ్, రమేష్ గౌడ్, యాదయ్య, వినోద్, కిషోర్ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 3) ఆమనగల్లు పట్టణానికి చెందిన గోల్డ్ స్మిత్ వ్యాపారి కాసోజు రాము కూతుర్లు, కుమారునికి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని ఆలేటి నారాయణ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారులను ఆశీర్వదించిన వారిలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బాలాజీ సింగ్, వసుపుల జంగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ వార్డు సభ్యుడు జంతక జానయ్య, మండల అధ్యక్షులు, జగన్, బిచ్య నాయక్, కృష్ణా నాయక్, శ్రీను నాయక్, ప్రసాద్, మైసయ్య, మహేష్, నాసర్, వెంకటయ్య , వివిధ పార్టీల నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# ఆగస్టు 14న నగరంలో ఆటోల బంద్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పట్ల అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా నగరంలో ఆగస్టు 14న ఒక్కరోజు ఆటోల బంద్ నిర్వహిస్తున్నారు అని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆది వారం హైదర్గూడా ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమకు అన్ని రకాల ఆర్టిఏ సర్వీస్ ఛార్జీలకు చెందిన జీవో నెంబర్ 51ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కొత్త ఆటో షోరూం డీలర్లు, ఫైనాన్షియర్లు దళారులతో కుమ్మక్కై ఆటోలు బ్లాక్ లో విక్రయిస్తున్న వారిపై పీడీ యాక్ట్ కేసు పెట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి డ్రైవర్ కు రూ 12000 / వెంటనే చెల్లించాలని, బయట జిల్లాల నుంచి ఆటోలు నగరంలో చట్ట వ్యతిరేకంగా తిరగకుండా చర్యలు చేపట్టాలని, టూ వీలర్ టాక్సీలను బెంగుళూరు మాదిరిగా ఇక్కడ నిషేధించాలని, ఆటోమేటర్ చార్జీలను వెంటనే పెంచాలని ,ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర చేసేవారికి శీతల పానీయాలను అందించిన హరిహర సేవా సంస్థ ప్రతినిధులు



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 03) శ్రావణమాసం సందర్భంగా కవాడి యాత్ర నిర్వహించిన ఉత్తరాది భక్తులు. శ్రావణమాసంలో హర హర మహాదేవ్ శంభో శంకర అంటూ నినాదాలు చేసుకుంటూ పాదయాత్రతో మంచిరేవులలోనీ పరమేశ్వరుడిని దర్శనం చేసుకున్నారు.కావడి యాత్రలో పాల్గొనే భక్తులకు హరిహర సేవా సంస్థ ప్రతినిధులు భక్తులకు శీతల పానీయాలు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి కావడి యాత్ర లో పాల్గొన్న భక్తులకు తమ వంతు కర్తవ్యం గా శీతల పానీయాలను పండ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ కి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, హరిహర సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట్ చెరువులో గుర్తుతెలియని మృతదేహం



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 03)గండిపేట చెరువులో గుర్తు తెలియని మృతదేహం గుర్తించిన జలాశయం ఉద్యోగులు. వెంటనే నార్సింగి పోలీసులకు సమాచారాన్ని అందించారు. రంగంలోకి దిగిన నార్సింగి పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండిపేట చెరువులో ఉద్యోగిగా పనిచేస్తున్న మునీర్ అలియాస్ ముజీబ్ మియా చెరువులోని నీటి మట్టాన్ని పరిశీలించేందుకు వాటర్ పంప్ వద్దకు ఆదివారం ఉదయం 6 గంటలకు సమయంలో వెళ్లగా, అక్కడ ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం నీటిలో తేలియాడుతూ కనిపించింది అని తమకు సమాచారం అందించారని వెల్లడించారు. తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 40 నుండి 45 సం. తెల్లటి టీ షర్ట్ మరియు బ్రౌన్ కలర్ లోయర్ ధరించి ఉన్నాడు అని తెలిపారు.సంఘటన స్థల పరిశీలన ప్రకారం మృతుడు చేపలు పట్టేందుకు వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తూ నీటిలో పడి మృతిచెందినట్లుగా అంచనా వేశారు. సరైన మరణ కారణాన్ని నిర్ధారించేందుకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ మార్చ్యూరీకి తరలించి విచారణ చేపడుతున్నామని వెల్లడించారు.ఎవరికైనా ఈ వ్యక్తి గురించి సమాచారం ఉంటే లేదా అతన్ని గుర్తించగలిగితే నార్సింగి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరు అని కోరారు.సంప్రదించాల్సిన నంబర్లు: 9490617189, 8712568341, 9491039034.

## బాలాపూర్ మండల సిఐటియు ఆధ్వర్యంలో సిఐ కి ఘన సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 03): మీర్ పేట్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శంకర్ కుమార్ నాయక్ తో పాటు క్రైమ్ డిఐ గౌరీ నాయుడు, ఎస్సై లను శాలువాలతో ఘనంగా బాలాపూర్ మండల సిఐటియు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ నాయకులు దాసరి నరసింహ, రమణ మేస్త్రీ, లక్ష్మారెడ్డి, దాసరి అరవింద్ కుమార్, భాస్కర్, సత్యం, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి ఆలయాలపై షెడ్డు నిర్మాణానికి కృషి చేయండి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయంపైన ఉన్న రేకుల షెడ్డును రెండు రోజుల క్రితం హయత్‌నగర్ ఎమ్మార్వో తన సిబ్బందితో కలిసి కూలగొట్టిన విషయంపై ఆదివారం వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కలిసి అక్కడ యధావిధిగా రేకుల షెడ్డు పునఃనిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దేవాలయం మీద ఉన్న రేకుల షెడ్డును యధావిధిగా నిర్మించుకునేందుకు తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని, ఈ విషయంపై హయత్‌నగర్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసి దేవాలయంపైన యధావిధిగా రేకుల షెడ్డును నిర్మించుకునేందుకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బడంగ్ పేట్ బి ఆర్ ఎస్ నాయకులు సీ ఐ కీ ఘన సత్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 03): మీర్ పేట్ ఎస్హెచ్ఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శంకర్ కుమార్ నాయక్ ను మర్యాదపదంగా కలిసిన బడంగ్ పేట్ బీఆర్ఎస్ నాయకులు శుభాకంక్షాలు తేలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి ఎస్సీ సెల్ అధ్యక్షులు పుట్టగళ్ళ సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు కర్రే బల్వంత్, గట్టు మహిపాల్, నరసింహ తదితరులు పాల్గొని మనస్ఫూరిగా అభినందనలు తెలిపారు.

# శ్రీ శ్రీ వనం మైసమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 03): శ్రీ శ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవం తోపాటు వనం మైసమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ మేయర్ పారిజాతా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ గ్రామం గౌడ సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సురమాంభ సమేత కంఠమహేశ్వర స్వామి వారి వార్షికోత్సవం, శ్రీ వనం మైసమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులందరూ విచ్చేసిన అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కమిటీ సభ్యులతోపాటు బాలాపూర్ ప్రజలందరినీ ఆయు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఆ దేవదేవ కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కళ్ళెం ఎల్లారెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, ధనరాజ్ గౌడ్, కృష్ణ గౌడ్, సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి లడ్డూవేలం పవిత్రమైనది

– మైసిగండి పెద్దవినాయకుడి లడ్డు ప్రసాదగ్రహిత జాటావత్ రమేష్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03):గణనాథుడి లడ్డూ ప్రసాదం అత్యంత పవిత్రమైనదని, గత యేడాది ఉత్సవాల్లో స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకోవడం తన అధృష్టంగా భావిస్తున్నట్లు కడ్తాల్ మండలం మైసిగండి పెద్ద వినాయకుడి లడ్డూ ప్రసాదగ్రహిత జాటావత్ రమేష్‌నాయక్ అన్నారు. స్వామివారి లడ్డూ ప్రసాదానిన 3లక్షల 50వేల రూపాయలకు దక్కించుకున్న తన కుటుంబానికి గణనాథుడి అనుగ్రహంతో అన్ని శుభాలే జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు గత యేడాది గణనాథుడి ఉత్సవాల సందర్భంగా మైసిగండి పెద్ద వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న రమేష్‌నాయక్ ఆదివారం ఉత్సవ కమిటి సభ్యులకు స్థానికుల సమక్షంలో 3లక్షల 50వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యేడాది గణేష్ నిమర్జనోత్సవాల విజయవంతానికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహార్ లాల్ నాయక్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హిరాసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్, గిరిజన సేవా సంఘం నాయకుడు హన్మానాయక్, నాయకులు రెడ్యానాయక్, యాదగిరి, రాందాస్ నాయక్, స్టాలిన్, కిషన్, తులసిరామ్, వినోద్, బిక్కు,కొర్ర శ్రీను, రాము, బోనిశంకర్, శంకర్ ,సుమన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్ర సక్సెస్‌ను తట్టుకోలేకే బిఆర్ఎస్ నాయకుల విమర్శలు

**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల బిఆర్ ఎస్ పాలనలో ప్రజలకు చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోసా, భూమి లేని వారికి ఆత్మీయ భరోసా, 60 వేల ఉద్యోగాలు, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ, ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధిని 19 నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేసి చూపించిందన్నారు. పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు గాని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గాని ఇవ్వని వాళ్ళు ప్రెస్ మీట్ పెట్టి ప్రజా సంక్షేమం గురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందన్నారు. గత పది సంవత్సరాల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని వికారాబాద్ జిల్లాకు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని జిల్లాకు రావలసిన సాగునీరు ప్రాజెక్టులను రద్దుచేసి కల్వకుంట్ల కుటుంబ సభ్యులు పరిపాలిస్తున్న నియోజకవర్గాలకు ప్రాజెక్టులు తరలించుకొని పోయారని ఇవన్నీ చేస్తుంటే అప్పుడు ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు చూస్తూ ఊరుకున్నారే తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి ఏనాడు ప్రభుత్వంతో కొట్లాడలేదని తెలిపారు.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ గురించి ప్రభుత్వం పై విమర్శలు చేసే ముందు మీరు 10 ఏళ్ల పాలనలో ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలని, పేదలకు సన్న బియ్యం ఇస్తానని మాట ఇచ్చి మాట తప్పిన మీరు నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నోటిఫికేషన్ ఇవ్వకుండా వాళ్ల జీవితాలతో చెలగాడం ఆడిన మీరు.. ప్రజాహితం కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత పాదయాత్ర పై మీరు విమర్శలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవ్వరూ చూసుకుంటూ ఊరుకోరని తగిన బుద్ధి చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం లో ఉన్నా, ప్రతిపక్ష హెూదాలో ఉన్న కేసీఆర్ ఫామ్ హౌస్ లో పండుకొని ప్రజల సమస్యలు గాలికి వదిలేసి అసెంబ్లీకి రాకుండా అధికారమే దాహం తో ఉన్న మీరు మీ నాయకుని గురించి మొదట మీరు మాట్లాడి తర్వాత వేరే వాళ్ళను విమర్శిస్తే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. గత పది ఏళ్ల పాలనలో వికారాబాద్ జిల్లాకు జరిగిన అన్యాయం ఈ రాష్ట్రంలో ఏ జిల్లాకు జరగలేదు. ఏ ఒక్క పెద్ద ప్రాజెక్టు రాలేదు ఏ రోడ్డు అభివృద్ధి చెందలేదు రాబందుల లాగా పేదల భూములు లాక్కొని, రియల్ ఎస్టేట్ దందా చేస్తూ ఎమ్మెల్యేలు డబ్బులు సంపాదించారే తప్ప ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఏనాడు కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనిచేయలేదు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇయ్యాలని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపారని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి రిజర్వేషన్లు సాధించడానికి కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయం తో ఉందని ఈనెల 5, 6 , 7 తేదీలలో ఢిల్లీలో ధర్నాలకు పిలుపు ఇచ్చి రిజర్వేషన్లను సాధన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నారని ఈ విషయాన్ని టిఆర్ఎస్ నాయకులు ఏ రోజు కూడా మద్దతు పలకకుండా బీసీలకు న్యాయం చేయాలని ఏమాత్రం ఆలోచన లేకుండా పదేళ్లు అధికారంలో ఉండి ఏనాడు బీసీలను పట్టించుకోకుండా నేడు రిజర్వేషన్ల అమలు కోసం ఏమాత్రం సపోర్ట్ చేయకుండా విమర్శిస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల మేలు కోసం అధికారంలో ఉన్నప్పటికీ పాదయాత్రలు చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తల కోసం కచ్చితంగా పార్టీ అధ్యక్షునిగా పార్టీ ఇన్చార్జిగా వారి బాధ్యతలను నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ 1 అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ , డిసిసి ఉపా అధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు జమీల్, నసీరుద్దీన్, గోపాల్, పట్టణ ఉపాధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ఏజాజ్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి జగన్, తౌర్య నాయక్, సర్వర్, అనంత రెడ్డి, రాజా పుల్లా రెడీ, అభిరామ్ పంతులు,మాజీ కౌన్సిలర్ వెంకటేష్, సీనియర్ నాయకులు ఖదీర్ భాయ్, మోయిజ్, వెంకటేష్, హరిశ్చందర్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు షోయబ్, నాగవర్ధన్, ఆనంద్, రవికాంత్, శ్రీను, రాధాకృష్ణ రెడ్డి, నిఖిల్, అన్వర్, మహేష్, జంగయ్య, మహేష్, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద 1వ తరగతికి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు జిల్లాలో అవకాశం : జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్ట్ 3): జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు బడ్జెట్ అనుకూలంగా, ప్రైవేట్ విద్యా సంస్థల్లో మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ (డే స్కాలర్) పథకం కింద 2025%–%26 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 01-06-2025 నాటికి 5 నుండి 6 సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలు ఈ ప్రవేశాలకు అర్హులు. అభ్యర్థులు మేడ్చల్%–%మల్కాజిగిరి జిల్లా వాసులై ఉండాలి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లోపు ఉండాలి. ఒక్క కుటుంబానికి ఒక్క విద్యార్థికే ప్రవేశ అవకాశం కల్పించబడుతుంది. నేటివిటీ, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు "మీ సేవ" ద్వారా పొందినవై ఉండాలి.

దరఖాస్తు ఫారాలు 04-08-2025 నుండి 14-08-2025 వరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో (%వా%-30, రెండవ అంతస్తు, ఐడీఓసీ భవనం, మేడ్చల్) లభిస్తాయి. పూర్తిగా భర్తీ చేసిన దరఖాస్తులను 14-08-2025 సాయంత్రం 5 గంటల లోపు అదే కార్యాలయంలో స్వయంగా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం వచ్చే దరఖాస్తులు ఏవీ పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

ప్రవేశాలు కల్పించే ఎంపికైన పాఠశాలలు ఇవే: ఆర్.ఎస్. హై స్కూల్, చింతల్ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, కుషాయిగూడ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, కూకట్‌పల్లి పద్మశ్రీ హై స్కూల్, బోడుప్పల్ నార్త్ సిటీ హై స్కూల్, సూరారం కృష్ణవేణి హై స్కూల్, మల్కాజిగిరి శ్రీ విజ్ఞాన భారతీ హై స్కూల్, తూంకుంట శ్రీ సాయివిద్యా నికేతన్ హై స్కూల్, జగద్గిరిగుట్ట

మరిన్ని వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, మేడ్చల్%–%మల్కాజిగిరి జిల్లా ను సంప్రదించగలరని అధికారులు సూచించారు.

# నూతనకల్ క్రికెట్ లీగ్ విజేతగా 'బ్రేవ్ హార్ట్స్'

**- వంశీ అద్భుత ప్రదర్శన - టోర్నీ స్పాన్సర్ దొంగల జగదీశ్వర్ రెడ్డి**

మేడ్చల్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 3):ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. నూతనకల్ క్రికెట్ లీగ్‌లో మొత్తం ఆరు జట్లు పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో 'సూపర్ రైజర్స్' వర్సెస్ 'బ్రేవ్ హార్ట్స్' జట్లు తలపడ్డాయి.చిరస్మరణీయ పోరులో 'బ్రేవ్ హార్ట్స్' జట్టు విజేతగా నిలిచింది. జట్టు ఆటగాడు వంశీ అద్భుతమైన ప్రదర్శనతో 50 పరుగులు చేయడంతో పాటు మూడు కీలక వికెట్లు పడగొట్టి జట్టు విజయాన్ని శాసించడంలో ప్రధాన పాత్ర పోషించాడు.ఈ టోర్నమెంట్‌కు ముఖ్య స్పాన్సర్‌గా వ్యవహరించిన దొంగల జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ %–% "క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి. వ్యక్తుల మధ్య స్నేహబంధం పెంపొందించడంలో, సామూహిక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరిగేలా చేసే ప్రధాన వేదికగా కూడా నిలుస్తాయి," అని తెలిపారు.గ్రామ యువతకు క్రీడల పట్ల పెరుగుతున్న ఆసక్తిని స్థానిక పెద్దలు, నిర్వాహకులు అభినందించారు.



## శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం...



మేడిపల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ లో శ్రీనల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాన్ని ఆదివారం వెంకటరమణ హిల్స్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి, నగర మాజీ మేయర్ అమర్ సింగ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి. మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి.కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ కుమార్ రెడ్డి,కాలనీ జనరల్ సెక్రటరీ వెంకటేష్ గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి ఆశీస్సులనుపొంది, దేవాలయంలో జరిగిన పలు సేవాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల అజయ్ రెడ్డి నాయకులు మహేష్,సాయిరాం రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కొలిచినప్పుడే అమ్మవార్ల చల్లని చూపు మనపై ఉంటుంది

**- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగా అని, ప్రతి ఒక్కరు గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో కొలిచినప్పుడే సుఖ శాంతులు కలుగుతాయని పోచారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో బోనాల పండుగ సందర్భంగా కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలపై అమ్మవార్ల చల్లని చూపు ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బవతిని నర్సింహా, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, సోమేష్, శ్రీను, శాంతి కుమార్, ప్రణత్ రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుగా వస్తున్న ఆటో-కారు "డీ"..

**పలువురికి గాయాలు..**



పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 3): ఎదురెదురుగా వస్తున్న ఆటో-కారు ఢీ కొనడంతో పలువురికి గాయాలు అయినట్లు ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. పూడూర్ మండల పరిధిలోని కండ్లపల్లి గేటు సమీపంలో టీజీ 34 టి 44 03 నెంబర్ కలిగిన ఆటోను టీఎస్ 34 డి 6210 నెంబర్ కలిగిన ఆల్టో కారు రెండు ఢీకొన్నాయి.ఈ ఘటనలో పలువురికి గాయాలు కావడం జరిగింది. ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామానికి చెందిన వారు ఆటోలో పరిగి నుంచి మన్నెగూడ మీదుగా హైద రాబాద్ వెళుతుండగా కండ్లపల్లి దగ్గర ప్రమాదం జరిగినట్లు తెలిపారు.ఈ ఘట నలో ఎవరికి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు.పాక్షికంగా గాయపడిన వారిని వైద్యం నిమిత్తం చేవెళ్లలోని మహేందర్ రెడ్డి హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.

# ముదిరాజ్ సంఘం గ్రామకమిటీలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): కందుకూరు మండలంలోని పలు గ్రామాలలో ముదిరాజ్ గ్రామ కమిటీలను ఆదివారం మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

★లేమూరు:లేమూరు గ్రామకమిటీ అధ్యక్షులు డిల్లీ శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బుట్టి కృష్ణ,ఉపాధ్యక్షులు బుట్టి మహేందర్, యూత్ అధ్యక్షులు భాషమోని కిరణ్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు.

★అగర్‌మియాగూడ: గ్రామ శాఖ అధ్యక్షునిగా నీరటి పాండు, ఉపాధ్యక్షులు నీరటి గిరిలను ఎన్నుకున్నారు.

సాయిరెడ్డిగూడ: గ్రామశాఖ అధ్యక్షులుగా గొర్రెంకల నర్సింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మలదేవుల పాండు, ప్రధానకార్యదర్శి గొర్రెంకల రామకృష్ణ,కోశాధికారి గదగూటిశ్రీనివాస్, యూత్ అధ్యక్షులు తేరేటి బాల్‌రాజ్‌లను ఎన్నుకున్నారు.

★దాసర్లపల్లి:గ్రామ శాఖ అధ్యక్షులు మీగడ శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కుర్ణమోని శ్రీనివాస్‌లు

ఉట్లపల్లి: అధ్యక్షులుగా కందటి సత్తయ్య

★కటికపల్లి:గ్రామశాఖ అధ్యక్షులుగా నూకం సురేందర్, యూత్ అధ్యక్షులుగా ఎక్కల రమేష్, ప్రధానకార్యదర్శి బుర్రకాయల బాలకృష్ణ,ఉపాధ్యక్షులు మేకం దనుంజయ, కోశాధికారి బూడిద బాల్‌రాజ్, యూత్ జనరల్ సెక్రటరీ ఎడ్ల శివకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడ్ల బాబురావు, కుర్ణమోని జయేందర్, బూసరమోని అంజయ్య,పులాగాజుల లింగం, డిల్లీ శ్రీధర్, కొర్వి సురేందర్, కాకి మధు, నల్లి సుదర్శన్, సన్నీళ్ల వెంకటేష్, సత్యం, ఎడ్ల మహేందర్,డిల్లీ గణేష్, పొలమోని అశోక్, భాషమోని యాదయ్య, ఎడ్ల రాజశేఖర్, నీరటి రవి,ఎడ్ల నారాయణ, నీటి గణేష్, తేరేటి రవి, మీగడ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

### మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ (న్యూస్ ఆగస్టు 03):మైసమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి కోరుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాపూర్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో, కంట మహేశ్వర స్వామి మూడో సంవత్సర వార్షికోత్సవంలో అమరేందర్ రెడ్డి పాల్గొని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అయినను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, రఘు గౌడ్, అరవింద్ గౌడ్, సురేష్ గౌడ్, కృష్ణ గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ జాతీయ వారోత్సవాలను జయప్రదం చేయండి



మహేశ్వరం ,మేజర్‌న్యూస్ (ఆగస్టు 3): ఈనెల 10న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375 వ జయంతి జాతీయ వారోత్సవాలను రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ అన్నారు. ఆదివారం మహేశ్వరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నిమ్మగూడెం సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కార్యదర్శి పులిమామిడి సురేష్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ కొండా రాజేష్ గౌడ్ , అనేగోని మచ్చేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ , కట్ట రాజేష్ గౌడ్ , పులిమామిడి శ్రీనివాస్ గౌడ్ , బాపిరాజు గౌడ్ , కట్కూరి వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

### సాయి నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 03): ప్రతి కాలనీల్లో, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చెప్పవచ్చునీ నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ సాయి నగర్ కాలనీలో 22 సీసీ కెమెరాలను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని చెప్పవచ్చు అన్నారు. ప్రతి కాలనీలలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇవి ఎంతో దోహదపడతాయనీ తెలిపారు. ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలందరూ ముందుకు రావాలిని అన్నారు.ఈ కార్యక్రమంలో మొదటి డివిజన్ మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టగళ్ల సంతోష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, సురేష్, నరసింహ, భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల మధ్యలో ఎస్‌టిపి వద్దు... ఆరోగ్యమే ముద్దు

- ప్లకార్డులతో ఆందోళనలు చేపట్టిన బాధితులు
- ఇప్పటికే దోమల బాధ అది చాలాదన్నట్టు మురుగునీటి శుద్ధి కేంద్రంతో దుర్వాసన బాధ తాము ఎలా బ్రతకాలి
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాము
- స్థానికుల ఆవేదన
- అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మేలు చేయాలి కీడు కాదు :పటోళ్ల కార్తిక్ రెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్ట్ 03)అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మేలు చేయాలి కానీ కీడు చేయొద్దు అని హితవు పలికిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఆదివారం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ ఒకటో వార్డు కేకే నగర్ ఫేస్ 2, బృందావన్ కాలనీ, విగ్నేశ్వర కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ ప్రజలు ఎస్ టి పి ప్లాంట్ తమ ప్రాంతంలో వద్దని ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ పటోళ్ల కార్తిక్ రెడ్డి , బిజిఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కొల్ల నాగరాజ్. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ. కోట్ల రూపాయలు పెట్టి ఇళ్లను కొనుగోలు చేస్తే తమను ప్రశాంతంగా బ్రతకనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి గ్రేవీ యార్డ్ అని మరోసారి మూసి ప్రక్షాళన తాజాగా మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తాం అని ఏదో ఒక సమస్యను తమపై రుద్దుతున్నారని మండిపడ్డారు.పైసా పైసా కూడబెట్టి ఇండ్లను కొనుగోలు చేసి ప్రతినెల లక్షల్లో ఈఎంఐ లు కడుతున్నామన్నారు. జీవితంలో ఇల్లు కొనుక్కొని కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవించాలని అనుకుంటే తమ కుటుంబ సభ్యులను రోడ్లపై ధర్నాలు చేసేలా చేశారు అని ఆక్రోషించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని బాధను వెళ్లగక్కారు.తాము ఏం పాపం చేశాము తమపై ఎందుకు కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు అని ప్రభుత్వ యంత్రాంగం పై ధ్వజమెత్తారు.అనంతరం రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ,రావుల కోళ్ల నాగరాజ్ ఆందోళనకారులకు మద్దతు తెలుపుతూ వారిని ఉద్దేశించి మాట్లాడారుఏ ప్రభుత్వమైనా అధికారంలో ఉంటే ప్రజలకు మేలు జరిగే పనులను చేపట్టాలే కానీ కీడు చేసే పనులు కాదని సూచించారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటే ఒక్కనాడు కూడా సామాన్యుల జోలికి రాలేదన్నారు.మూసి ప్రక్షాళన పేరుతో బఫర్ జోన్ లలో నిర్మాణాలు చేపట్టారని నోటీసులు ఇచ్చి వారి జీవితాలను చిన్నాభిన్నం చేశారన్నారు. ఆనాడు కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీగా ఆందోళన లు చేపట్టి బాధితుల పక్షాన నిలబడ్డామని గుర్తు చేశారు. మూసి పరివాహ ప్రాంతంలో నివసించే వారి ఇండ్ల మీదికి జెసిబి లు వెళితే మొదట బిఆర్ఎస్ నాయకుల పై నుండి వెళ్లాలని నిరసనలు తెలుపమని అన్నారు. నాడు చేపట్టిన నిరసనల కారణంగా ప్రభుత్వం వెనుకడుగు వేసిందని తెలిపారు. ఇప్పుడు కూడా గంధం గూడ పరిసర కాలనీల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పలు కాలనీల మధ్య మరుగు నీటి శుద్ధి కేంద్ర నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని . కాలనీల మధ్య లో ఎస్ టి పి నిర్మాణం చేపట్టడం దారుణం అన్నారు.ఎస్ టి పి ఏర్పాటును కేకే నగర్, బృందావన్ కాలనీ, రంగారెడ్డి కాలనీ, విగ్నేశ్వర్ కాలనీ, దత్తాత్రేయ కాలనీ, తోపాటు పది కాలనీలా ప్రజలు అభ్యంతరం చేస్తున్నప్పటికీ వారి ఆవేదనను పట్టించుకోకుండా మొండివైఖరి ప్రదర్శించడం ప్రభుత్వానికి మంచిది కాదని హితవు పలికారు. ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా వారికి సహాయ సహకారాలు అందిస్తామని. సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేకే నగర్, బృందావన్ కాలనీ ,విగ్నేశ్వర కాలనీ ,దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి నగర్, కాలనీవాసులతో పాటు, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, బి జె ఎం సి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, గాజుల చంద్రశేఖర్, గంగాని రవికుమార్, సుధాకర్ గౌడ్, ఉదయ్ గౌడ్ ,శాంతి నాయక్ ,శాంత కుమార్ , పెంటయ్య యాదవ్ ,పాండు, ఇస్మాయిల్, ఇంతియాజ్, సయ్యద్ హాజీ, శ్యాముల్, రాజ్ కుమార్, నరసింహ ,కీర్తి కాంత్ ,జ్యోతి ,మాధవి, రాధిక, దేవి ,సుగుణ, మహేష్, యుగంధర్, జావేద్, రాజు, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- హాజరైన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి - సొంత నిధులతో కాలనీ ల కమాన్లను ఏర్పాటు చేసిన హరి శంకర్ రెడ్డిని అభినందించిన మాజీమంత్రి





మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 03 పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి జన్మదిన వేడకలను ఆదివారం పీర్జాదిగూడలో ఘణంగా నిర్వహించారు. ఈవేడుకలకు మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిలు హాజరై శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజి కార్పోరేటర్ హరిశంకర్ రెడ్డి సొంతనిధులతో నిర్మించిన సాయినగర్ హిల్స్ కాలనీ, విహారిక కాలనీ, ఇంద్రప్రస్థ కాలనీల కమాన్లను మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పీర్జాదిగూడ ప్రధాణకార్యదర్శి ఎడవల్లి రఘువర్దన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కొల్తూరి మహేష్. మధుసూధన్ రెడ్డి. నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి ఎనుగు మనోరంజన్ రెడ్డి. జావీద్ ఖాన్, ప్రభు, జోగిరెడ్డి, బుల్లెట్ శంకర్, కిరణ్ నాయక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని భూములకు ఎసరు...

- ఆలయాల భూములను కాపాడుదాం రండి..
- న్యాయ పోరాటానికి సిద్ధం..
- బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు,అధికార ప్రతినిధి రవీందర్






పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 3): దేవుని భూములకు రక్షణ కరువైందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు,అధికార ప్రతినిధి రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలోని దేవుని భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెన్గోముల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 48 లో ఉన్న 13.20 ఎకరాల ఎండోమెంట్ భూమిని మొహమ్మద్ ఆసిఫ్ అనే వ్యక్తి కబ్జార్ చేశారని ఆరోపించారు. ఉన్నతాధికారుల సహాయంతో ఇనాం భూములను పట్టా భూములుగా మార్చుకొని క్రయవిక్రయాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎండోమెంట్ భూములకు ఓ ఆర్ సి లు ఇచ్చి పట్టాలు అమలు చేయడం ఏంటని ప్రశ్నించారు. సర్వేనెంబర్ 48 లో ఉన్న 13.20 ఎకరాల భూమిని గోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూమి అని తెలిపారు. గోపాలస్వామి భూమిని 1969లో కరీముల్లా ఖాన్ తండ్రి హాజీ ఖాన్ అనే వ్యక్తి రైను చేసుకుంటూ జీవించేవారని తెలిపారు. అంతలోనే 1996-97 లో దేవుని భూమికి ఇతను పట్టాదారుగా ఎలా మారాడని ప్రశ్నించారు. 2002-03లో కరీముల్లా ఖాన్ తండ్రి ఆజీ ఖాన్ ఇట్టి భూమిని తిరిగి అంజమ్మ భర్త మాణిక్య రెడ్డికి 3.20 ఎకరాలు,సురేందర్ రెడ్డి తండ్రి మాణిక్య రెడ్డి కి 3.20 ఎకరాలు,నరేందర్ రెడ్డి తండ్రి మాణిక్య రెడ్డికి 6.21 ఎకరాలు విక్రయించారని తెలిపారు. 1987లో ఈ భూవివాదంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి డాక్యుమెంట్ క్యాన్సల్ చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారం అంతా కోర్టులో ఉండగానే రైతులు మారుతున్నారని దేవుని భూమిని కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. సర్వే నంబర్ 311,312 లో ఉన్న 4.30 ఎకరాల భూమి సంజీవ స్వామి దేవాలయం భూమి అని,ఈ భూమి ప్రైవేట్ వ్యక్తుల కబ్జాలో ఉందని తెలిపారు. ఇంకా వెలుగులోకి రాని భూములు ఎన్నో ఉన్నాయని అన్నారు. దేవుని భూములను కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రియేటర్లకు,బ్రోకర్లకు అధికారులు పనిచేస్తూ దేవుని భూములను సైతం మింగేసారని మండిపడ్డారు. దేవుని భూముల జోలికి వస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దేవాలయాలకు సంబంధించిన డాక్యుమెంట్లో పక్కాగా తమ వద్ద ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని దేవుని భూములకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ మనోహర్ గౌడ్,మల్లేశం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట మున్సిపాలిటీలో ఆషాఢ బోనాల జాతర వైభవం

## శ్రీ రంగవరం, లింగాపూర్, కొనాయిపల్లి గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగ



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 3): ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం నాడు ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రంగవరం, లింగాపూర్, కొనాయిపల్లి గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో సిద్ధం చేసుకున్న బోనాలను ఊరేగింపుగా గ్రామదేవతల వద్దకు తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో మహిళలు, పిల్లలు, యువకులు, పెద్దలు విశేషంగా పాల్గొన్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేకంగా అభిషేకాలు, అలంకారాలు, నైవేద్యాలు సమర్పించారు. బోనాల ఊరేగింపులో స్థానిక వాయిద్యాల హడావుడితో సాంప్రదాయ వాతావరణం నెలకొంది. ప్రతి గ్రామంలోనూ గ్రామస్తులు సమిష్టిగా పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

# రిజర్వేషన్లతోనే బీసీలకు న్యాయం

## ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.చెన్నరాములు



కొడంగల్, మేజర్న్యూస్ (ఆగస్టు 3): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుతోనే న్యాయం జరుగుతుందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగమోని చెన్నరాములు అన్నారు. ఆదివారం కొడంగల్లో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కొడంగల్ నియోజకవర్గ స్థాయి బీసీ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపితే కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని, మరో వైపు రాష్ట్రంలో ధర్నా చేస్తామని నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే తెలంగాణ ఉద్యమం తరహాలో మరో పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. బీసీలందరూ ఐక్యమత్యంగా ఉంటూ రిజర్వేషన్ల సాధనకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు మహజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రామన్నగౌడ్, వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం నాయకులు తలారి శేఖర్, వెంకటయ్య, వివిధ కుల సంఘాల నాయకులు భీమారాజు, ఆశప్ప, సుదర్శన్, విజయ్కుమార్, కిష్టప్ప, అనిల్, మురళీ, వెంకట్రాములు, నర్సిములు, సాయిలు, బసప్ప, వెంకటప్ప, నర్సిములు, వెంకటప్ప, కుర్మయ్య, లక్ష్మి, ఎల్లమ్మ, మల్కప్ప, కాశప్ప, రాములు, మల్లప్ప, ఆశప్ప, శ్రీనివాస్, హనుమంతు, వెంకటప్ప, బాలప్ప, లక్ష్మప్ప, భగవంతు, గోపాల్, నర్సిములు, శ్రీనివాస్, రమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం..

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న పూర్వ విద్యార్థులు





పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్టు 03). స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెంబర్ 2 ఆవరణలో 2002- 2003 సంవత్సరంకు సంభవించిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అందరూ కలిసి కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అందరం కలిసి మెలిసి కష్టకాలంలో ఉన్న స్నేహితులకు అండగా నిలువాలని నిర్ణాయించుకున్నారు. తమ బ్యాచ్ తరపున గత కోన్ని రోజుల నుండి వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించమన్నారు. తర్వలో కూడా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని వారు తెలియజేశారు. ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ చేతులకు వేసుకోని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, పర్షమోని బాబులను పలువురు స్నేహితులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేష్, సందీప్, బాబా, ప్రవీణ్, బాబు, నరేష్, రవి, నరసింహ, వెంకటేష్, చిమ్నా, హన్ను, వెంకటేష్, ఖయ్యూం, సురేష్, బిచ్చయ్య యూనూష్, యాదయ్య, మీరా హుస్సేన్, రాజు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
4 ఆగస్టు 2025

# బీసీల సంక్షేమం కోసం బీసీ నాయకులమంతా కలిసికట్టుగా పని చేయాలి

**- చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య - చేవెళ్ల మండల బీసీ సంఘం సంక్షేమ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ నియామకం**



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 3) బీసీల సంక్షేమం కోసం బీసీ నాయకులు అంతా కలిసికట్టుగా పనిచేయాలని చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య అన్నారు. ఆదివారం రోజున చేవెళ్ల మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా చాకలి వెంకటేష్ ఎన్నికయ్యారు. వీరిద్దరికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బండమీది వెంకటయ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం బీసీలందరూ ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిందని, మైనార్టీలను కలపకుండా, కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేదాకా ప్రభుత్వంపై బీసీ నాయకులు అంతా ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన శేఖర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత బాధ్యతలు ఇచ్చినందుకు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు, చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు వెంకటయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, చేవెళ్ల మరియు శంకర్పల్లి బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**▸▸ విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్ రావు ▸▸ వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యూషన్లు ప్రారంభం ▸▸ వెన్నెల ఫౌండేషన్ చైర్మెన్ అనంగారి భాస్కర్**



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలంటే చిన్నప్పటి నుంచే ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్ రావు సూచించారు. ఆదివారం మండలంలోని మంచాల, రంగాపూర్ గ్రామాలలో వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువంటే కేవలం అక్షర జ్ఞానం కాదని, దేశ అభివృద్ధిలో కీలకమైన భాగమని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు సమాజంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయులు గాందీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అంబేద్కర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సేవా రంగంలో మధర్ థెరిస్సా వంటి వారిని ఆదర్శంగా తీసుకోని, సృజనాత్మకంగా ఆలోచిస్తూ.. అబ్దుల్ కలాం, థామస్ అల్వా ఎడిసన్ వంటి వారి మార్గంలో అడుగులు వేసి సరికొత్త అంశాల్ని పరిశీలించి, పరిశోధించి అద్భుతమైన ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తరగతి గదిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ బాలోత్సవ కమిటీ కార్యదర్శి సోమన్న విద్యార్థులకు సూచించారు. వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్లకు సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులను ట్యూషన్ సెంటర్లలో నియమిస్తున్నామని వెన్నెల ఫౌండేషన్ చైర్మెన్ అనంగారి భాస్కర్ అన్నారు. ట్యూషన్ సెంటర్లలో కేవలం చదువు మాత్రమే కాకుండా మానవీయ విలువలు, మంచితనం, ఆటపాటలు, మానసిక ఉత్తేజాన్ని కలిగించే అంశాల్లో శిక్షణ ఫన్నీ గేమ్స్ వంటివి ఉంటాయని భాస్కర్ తెలిపారు. విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు సమాజాన్ని ఉన్నతంగా నిలిపేందుకు ఈ ట్యూషన్ సెంటర్లు ఉపయోగపడతాయని, వీటిని విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ. 42వేల ఆర్థిక సాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ జూలై 03): ఆపదలో ఉన్న పేదలకు లక్షల రూపాయల ఆర్థిక సమాయం అందజేస్తూ అండగా వుంటున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ తన ట్రస్ట్ ద్వారా పేదింటి ఆడబడ్డల పెళ్ళిలకు 21వేల రూపాయల నగదుతో పాటు మేనమమ కానుకగా పట్టుచీరను అందజేసి కొండంత భరోసా నింపుతున్నారు. ఈమేరకు ఆదివారం కడ్తాల్ మండలలోని గాన్గుమర్లతాండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు చెందిన నేనావత్ దేవి, కిషన్ దంపతుల కుమార్తె మీనా వివాహానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 21వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను అందజేశారు. అంతేగాకుండ మీనా వివాహానికి గ్రామపంచాయతీ మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ 5వేల రూపాయలు, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్య నాయక్ 5వేలు , మాజీ ఉపసర్పంచ్ శారద పాండు 25వేలు, శ్రీను 10వేలు ,లక్ష్మణ్ 10వేలు శ్రీను 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండలపరిధిలోని రేఖ్య తాండ గ్రామపంచాయతీ పరిధిలోని టాక్‌రాజ్ గూడ గ్రామపంచాయతీకి చెందిన వడ్త్యావత్ అనిత, దేవుల దంపతుల కుమార్తె నిహారిక వివాహానికి దశరథ్‌నాయక్ హాజరై మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, నాయకులతో కలిసి తన ట్రస్టు ద్వారా 21వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కానుకగా పట్టుచీరను అందజేశారు. అదేవిధంగా నిహారిక వివాహానికి కోట్య 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్, మంజుల చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, జగన్, నాయకులు రాములు నాయక్, ధర్మ, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, చందు, పాండు, రాజు, శ్రీకాంత్, మహేష్, చందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:3): గుర్జుం పల్లి గ్రామానికి చెందిన నర్సింహులు గౌడ్ కూతురు వివాహ వేడుకలలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎదిరా మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు. మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్, తంగెళ్ల పల్లి మాజీ ఎం పి పి తనయుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, ప్రశాంత్, మాజీ ఎం పి టి సి రాములు, మండల బి సి అధ్యక్షుడు నర్సింహులు. మల్యాన శివరామ్ లు గౌడ్, సత్యం ముదిరాజ్, వర్కళ శివరాజ్, చిన్నకుర్వా శేకర్, పద్మరం భాస్కర్ గౌడ్, చందు గౌడ్, జిల్లేడు నవీన్ పటేల్, ఎదిర వెంకటేశం, మద్దూరి బాలయ్య, వీరన్న పెట్ నర్సింహులు, మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బంగారు రామచంద్రయ్య పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03): గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఇష్తియాక్ అన్సారి తన భార్య నజీర ఖాతూన్(25) తో కలిసి జీవనోపాధి కోసం తన స్వస్థలం నుండి బాలాపూర్ మండలం, వాది ఈ ముస్తఫా ప్రాంతానికి వలస వచ్చి, కూలి పనులు చేసుకుంటూ ఉన్నారు. అతనికి ముగ్గురు కుమారులు. అయితే ఈనెల 2న తెల్లవారుజామున 2:30 గంటలకు తన భార్య, తన 4 నెలల కుమారుడు జిషాన్ తో కలిసి ఇంట్లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. ఉదయం లేచి చూసిన అన్సారికి తన భార్య కుమారుడు ఇంట్లో కనిపించలేదు. తన భార్య మొబైల్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని ఉంది. వారికోసం చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో అన్సారి పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# స్లాబ్ వేయడంతో ఆనందంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు

**సొంతింటి కలనెరవేరిందని సంతోషం**




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 03): ప్రతి పేదవాడికి సొంతింటి కల నేరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది.పేద వానికి సొంతింటి కల నేరవేరనుండడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కళ్లల్లో ఆనందం నెలకొంది. మండలంలోని లేమూరు గ్రామంలో మంచాల శంకరమ్మ నిరుపేద కుటుంబం కావడంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయింది. ప్రభుత్వం విడతల వారిగా బిల్లులు చెల్లిస్తుండడంతో బేస్‌మెంట్‌కు లక్ష, ఇంటి గోడలకు లక్ష రూపాయలు మంజూరు అయ్యాయి. స్లాబ్ పూర్తి కావడంతో కలవేర సమయం ఆసన్నమయిందని లబ్దిదారురాలు శంకరమ్మ సంతోషం వ్యక్తం చేయడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీ కేఎల్‌ఆర్, కాంగ్రెస్ నాయకులు కోరుపోలు రాణప్రతాప్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పూరిగుడిసెలో ఉండి పక్క ఇళ్లు కావడం చెప్పలేని సంతోషంగా ఉందని అన్నారు. ఆత్మగౌరవంతో బ్రతికేలా సొంత ఇల్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలికారు. కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మూల ఇంద్రారెడ్డి, ఎండి రహీమ్, గూడూరు మధుకర్ రెడ్డి, ఎలుక కరుణాకర్‌రెడ్డి,చిన్నగల్ల రాజభూషణం, కోమటి శ్రీనివాస్, మంచాల యాదయ్య, మంచాల స్వామి,ఫీటర్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి శ్రమించి ముందుకు నడిచినప్పుడే విజయాలు సొంతం

## - జె.ఎన్.టి.యు హైదరాబాద్ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ టి.కిషన్ కుమార్




ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : విద్యార్థులు ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యతలను పెంపొందించుకొని, కష్టపడి సమస్యలకు భయపడకుండా శ్రమించి ముందుకు నడిచే వారిదే విజయమని జే.ఎన్.టి.యు హైదరాబాద్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ టి.కిషన్ కుమార్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన గ్రాడ్యుయేషన్ డే 2025 కార్యక్రమంలో వైస్ చాన్స్ లర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డితో కలసి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకోసం జర్మనీ యూనివర్సిటీలతో ఒప్పందం జరిగిందని, తదనుగుణంగా మాస్టర్ డిగ్రీ చేసే వీలుంటుందని చెప్పారు. తల్లిదండ్రులు ఆహర్నిశలు కష్టపడి తమ పిల్లను ప్రయోజకులిగా చేసుకోవడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యతను పెంపొందించి మంచి భవిష్యత్తు అందించే విధంగా తీర్చిదిద్దిన ఎన్ఎంఆర్ఈసి యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం కళాశాల ఆవరణలో ఐడియా లాబ్ ను ప్రారంభించారు. డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులకు విద్యా సంస్థల ఛైర్మన్ సంధ్యావళి కేతిరెడ్డి అభినందనలు తెలిపారు. అంతకు ముందు విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భాషా నైపుణ్యంతో పాటు బాధ్యతలు నిర్వర్తించడం ఎంతో ముఖ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ దివ్య నల్ల, విద్యా సంస్థల కోశాధికారి డాక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎన్.వి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రాజశేఖర్, వివిధ విభాగాల హెచ్ఓడిలు , ఆధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత,బహుజనుల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**- బోడుప్పల్లో 337వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల సమర్పణ**

**- చుండూరు అమరులకు ఘన నివాళులు అర్పించిన**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య**



మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్ట్ 03 దళిత,బహుజనుల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య అన్నారు.ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ లో నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 337వ జ్ఞానమాల సమర్పణ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ చుండూరు మారణకాండ జరిగి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా అమరులకు నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటికి అమలు కావడం లేదని,సుమారు 80 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో ఇంకా దళితుల పైన దాడులు, మానభంగాలు జరగడం దురదృష్టకరమని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా రాజ్యాంగాన్ని అమలు చేయకపోవడంతో ధనవంతుడు మరింత ధనవంతుడిగా పేదవాడు ఇంకా నిరుపేదగానే ఉన్నారని,బడుగు,బలహీన,దళిత బహుజనల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,గరుగుల యాకయ్య,యేసు రాజు,చిల్ల అంజయ్య,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# లలిత కళా సమైక్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా 31వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ ఉత్తమ సేవా ఎంపీపీగా అవార్డు అందుకున్న మాజీ ఎంపీపీ తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా**






యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు3) లలిత కళా సమైక్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, తొమ్మిది రాష్ట్రాలకు సంబంధించిన అన్ని రంగాల కళాకారులకు అవార్డుల ప్రధాన నోత్సవం త్యాగరాయ గానసభ హైదరాబాద్ చిక్కడపల్లి నందు జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రుద్రరాజు పద్మరాజు,ఎమ్మెల్సీ,సినిమా రంగ ప్రముఖులు శివాజీ రాజా జనార్ధన్ రావు పాల్గొని కార్యక్రమంలో సభఅధ్యక్షత లక్ష్మణ వహించగా,ఈ కార్యక్రమాల్లో బాలేశ్వర్ గుప్తాకు తెలంగాణ ఉత్తమ ఎంపీపీ అవార్డు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారికి మూడు అడుగుల ఫీల్డ్, సువర్ణ కంకణం మెడలో గోల్డ్ మెడలు శాలువా పోలకిరీటంతో ఘనంగా సత్కారం జరిగింది వీరి సేవలు ఉపయోగపడినందుకుగాను వీరికి సత్కారం జరిగింది.ఈ సందర్భంగా పుర ప్రముఖులు అభినందించారు.

# సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన..

**చెన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి**



పూడూర్, మేజర్ న్యూస్ ( ఆగస్టు 3): సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం చేత పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మెరుగైన సమాజం,మార్పు కోసం యువత ముందడుగు వేయాలన్నారు.డ్రగ్స్ గంజాయి నిషేధిత గుట్కా లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.మాదకద్రవ్యాలు బారిన పడకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.మద్యం సేవించి వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు,వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు తెలిపారు.అత్యవసరమైతే 100 డయల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎముకల ఆరోగ్యానికి నీటి ప్రాముఖ్యత

## - మరచిపోకూడని రహస్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మనిషి దృఢంగా ఉండాలంటే ఎముకలు బలంగా ఉండాలి. మానవ శరీరం పూర్తిగా ఎముకల నిర్మాణంపై ఆధారపడ ఉంటుంది. అయితే ఈ ఎముకల బలమే మనిషి ఆరోగ్య రహస్యం. జాతీయ ఎముక జాయింట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎముకల ఆరోగ్యానికి చాలామందికి తెలియని ఒక ముఖ్యమైన అంశాన్ని గుర్తుచేసుకోవాలి. అదే నీటి ప్రాముఖ్యత.కాల్షియం, విటమిన్ డి, వ్యాయామం వంటివి ఎముకల బలానికి అవసరమని అందరికి తెలుసు. కానీ, నీరు కూడా అంతే ముఖ్యమైనదని చాలా తక్కువ మంది గమనిస్తారు. “ఎముకలు జీవించగల గుట్టు గల కణాలు. వాటిలో సుమారు 25% నీరు ఉంటుంది,“శరీరంలో నీటి కొరత వస్తే, ఎముకలు గట్టిపడిపోతాయి, అవే సులభంగా పగిలే ప్రమాదం ఉంటుంది.”నీటి తగినంత తీసుకోవడం ఎముకల ఆరోగ్యానికి క్రొత్త శక్తిని ఇస్తుంది. నీరు కాల్షియం శోషణ / శరీరమంతా పంపిణీకి అవసరం. నీటి లోపం వల్ల ఇది అర్ధవంతంగా జరగదు. ఎముకల పునర్నిర్మాణం %-% పాత కణాలను తొలగించి కొత్త కణాలు ఏర్పడే ప్రక్రియ. నీటి ద్వారా వేగవంతంగా జరుగుతుంది. నీటి కొరత దీన్ని మందగించేస్తుంది.

జాయింట్ ఆరోగ్యం, నీరు లేకుండా జాయింట్ల మధ్య ఉండే సైనోవియల్ ద్రవం తక్కువవుతుంది. ఫలితంగా కీళ్ల నొప్పులు, గట్టితనం, అధిక రాసిపోడం జరుగుతుంది.నీటి కొరత వల్ల కలిగే లక్షణాలు: కండరాల మూర్చలు, జాయింట్ నొప్పులు, అలసట, గట్టితనం.

ఎముకల ఆరోగ్యానికి నీటి సేవనానికి సూచనలు:

రోజంతా నీటిని త్రాగడం, తురష, దోసకాయ, బత్తాయి వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు తినడం, టీ, కాఫీలు, మద్యం తగ్గించడం, వేసవి కాలంలో వ్యాయామ సమయంలో నీరు ఎక్కువ త్రాగడం“వయసు పెరిగేకొద్దీ శరీరం నీటిని నిలుపుకోలేకపోతుంది,” “రోజూ తగినంత నీరు త్రాగటం ద్వారా ఆస్టియోపోరోసిస్, జాయింట్ నొప్పులు వంటి సమస్యల నుండి మేము ముందస్తు రక్షణ పొందవచ్చు.”

# హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మూడు ఏళ్ళలోపు తప్పిపోయిన చిన్నారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాన్‌గార్ బస్తీ కమ్యూనిటీహాల్‌వద్ద ఓ మూడు ఏళ్ళలోపు చిన్నారి,తప్పిపోయి ఏడ్చుకుంటూ ఉండడంతో, పెట్రోలింగ్‌లోనున్న పోలీసులు ఆ చిన్నారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, చిన్నారి తల్లిదండ్రుల వివరాలను ఆరాతీస్తున్నారు. తప్పిపోయిన చిన్నారి పసుపు రంగు టీ షర్ట్,పింక్ కలర్ నిక్కర్ ధరించిందని,మూడు అడుగుల ఏత్తు ఉంటుందని,చిన్నారి హిందూ మతానికి చెందినదని పోలీసులు తెలిపారు. ఈ చిన్నారికి సంబంధించిన వారు ఏవరైనా ఉన్నా,లేకపోయిన,చిన్నారి సంబంధితులను గుర్తుపట్టేవారు ఏవరైనా ఉంటే, నేరుగా హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# పోతాయిపల్లి చెరువు వద్ద చెత్త తొలగింపు



## సూర్య ఎఫెక్ట్

- అధికారులు రంగంలోకి జెసిబితో వ్యర్థాలు తొలగింపు
- మరోసారి చెత్త వేస్తే జరిమానా హెచ్చరిక
- సమస్య పరిష్కారంపై సంతోషం వ్యక్తం చేసిన స్థానికులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 03):"కంపు కొడుతున్న పోతాయిపల్లి చెరువు!" అనే శీర్షికతో ఆదివారం (ఆగస్టు 2) సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు సత్వర స్పందన చూపారు. అదే రోజు ఉదయం జెసిబి యంత్రాన్ని ఉపయోగించి చెరువు పరిసరాల్లో పడేసిన చెత్త, వ్యర్థ పదార్థాలను పూర్తిగా తొలగించారు. అనంతరం మట్టి పోసి చదును చేయించారు.





సూర్య
www.suryaa.com
03 Aug 2025 - Page 8

### కంపుకొడుతున్న పోతాయిపల్లి చెరువు

- కలుషితమవుతున్న భూగర్భ జలాలు
- అనారోగ్యాల పాలవుతున్న స్థానిక ప్రజలు
- వ్యర్థాలు వేసే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

వ్యర్థాలతో నిండిన చెరువు

శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు 02): మేడ్చల్ జిల్లా తూముకుంట పురపాలక సంఘం పరిధిలోని పోతాయిపల్లి చెరువు దుర్గంధభరితంగా తయారైంది. పోతాయిపల్లి చెరువుకు సమీపంగా నివాసముండే స్థానిక ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాల నుండి ఆటోలో వచ్చి కుళ్ళిన వ్యర్థ పదార్థాలను చెరువులు ఇష్టానుసారంగా పడేస్తుండటంతో పోతాయిపల్లి చెరువులో ఉన్న నీరు పచ్చగా మారి కంపుకోడుతోంది. వ్యర్థ పదార్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. వ్యర్థ పదార్థాలు వేయడంతో వీధి కుక్కలు అక్కడనే తిష్ట వేసి రోడ్డుపైకి రావడంతో వాహనదారులు పలుమార్లు ప్రమాదాలకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోతాయిపల్లి చెరువు గ్రామానికి సమీపంలో ఉండటంతో అధికారులు ఎన్ని ఆదేశాలు జారీ చేస్తున్నా ఎన్నిసార్లు శుభ్రం చేస్తున్నా దూర ప్రాంతాల నుండి ప్రజలు తమ ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను, చెత్తను తీసుకువచ్చి పోతాయిపల్లి చెరువు అంచులలో పడేస్తున్నారు. స్థానిక ప్రజలు వేసే చెత్త చెరువు అంచుల లో నుంచి నీటిలోకి చేరి నిల్వ ఉండటంతో దుర్గంధ భరితంగా మారుతుంది. దీంతో అందులో దోమలు తిష్ట వేయడంతో సమీప కాలనీల్లో దోమల బెడద ఎక్కువై స్థానిక ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ఒకవైపు నుంచి చెత్తాచెదారం వేయడం, మరోవైపు నుంచి మురుగునీరు చెరువులోకి వదిలేయడంతో చెరువులో నీరు పూర్తిగా పచ్చగా మారింది.

పోతాయపల్లి చెరువులో చెత్తవేసే వారిపై చర్యలు తీసుకోవాలి : తీగుల్ల బిక్షపతి గౌడ్, పోతాయిపల్లి గ్రామస్తుడు

ఇతర ప్రాంతాల నుండి ఆటోలో వచ్చి వ్యర్థ పదార్థాలను, కుళ్ళిన మాంసాన్ని పోతాయపల్లి చెరువులో వేయడం వల్ల చెరువు మొత్తం కలుషితమవుతుంది. చెరువులో వ్యర్థ పదార్థాలు వేసే వారిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

భవిష్యత్తులో మళ్లీ చెత్త వేయకుండా జాగ్రత్త చర్యగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. చెత్త వేస్తే జరిమానా విధిస్తామని బోర్డుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. పత్రిక కథనంతో సమస్యపై స్పందించిన అధికారుల చర్యపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని వెలికి తీసిన సూర్య రిపోర్టర్ రవి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రక్తదానంతో ప్రాణధాతలుగా నిలవడం అభినందనీయం

### కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): రక్తదానంతో ప్రాణధాతలుగా నిలవడం అభినందనీయమని కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కొడంగల్ యువ సేన ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి న్యాయమూర్తి శ్రీరామ్, జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్, సీఐ శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం రోజు ప్రత్యేకతను చాటుకునే విధంగా రక్తదానంతో ప్రాణధాతలుగా నిలవడం హర్షనీయమని యువసేన ఫ్రెండ్స్ సభ్యులను అభినందించారు. గత 10 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలవడం సంతోషదాయకం అన్నారు. జిల్లా డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఎంతో మందికి ప్రాణదానం చేసిన వారమవుతామని, రక్తదానంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతీ ఒక్కరూ కనీసం ఆరు నెలలకోసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. అనంతరం యువసేన ఫ్రెండ్స్ సభ్యులు టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్‌లను




అందించారు. ఈ కార్యక్రమంలో యువసేన ఫ్రెండ్స్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా..స్నేహానికి కన్న మిన్న లోకాన లేదురా...

### స్నేహితుల దినోత్సవం సందర్భంగా బాల్యమిత్రునికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్‌న్యూస్(ఆగస్టు 03):స్నేహానికి కన్న మిన్న లోకాన లేదురా అన్న సినీగేయం ద్వారా స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని చాటుకున్నారు. వివరాలలోకి వెళ్తే కందుకూరు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన సీహెచ్ లింగం అలియాస్ కృష్ణ గత మూడు నెలల కిందట తన పనిచేసే అల్మార తయారి కంపెనీ వెళ్లి తిరిగి ఇంటింటి వస్తుండగా సాయంత్రం ఏడు గంటల సమయంలో రాచులూరు గేట్ సమీపంలో టిప్పర్ లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కుడి కాలు,చెయి ఎముకలు విరగడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్సకోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా 9 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న కందుకూరు ఉన్నత పాఠశాలలో 1997–98 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవ సేవే మాధవ సేవగా భావించి ఎవరికి తోచిన సహాయాన్ని వారు అందించారు. స్నేహితులు అందరు కలిసి 45.వేలు రూపాయలను ఆదివారం మిత్రుని స్వ గృహంలో అందించారు. స్నేహితుల దినోత్సవం రోజున ఆపదలో మిత్రునికి ఆర్థిక సహాయం అందించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు బర్కం వెంకటేష్, సౌడపు శేఖర్ గౌడ్,ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్, జంగాచారీ, కె.సుభాష్, ఎడ్ల మల్లేష్, ఆర్.రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### – మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాడ్గుల మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జటావత్ లాలునాయక్ ఆకాంక్షించారు. మండల పరిధిలోని పల్గుతాండ గ్రామపంచాయతి పడమటితాండలో ఆదివారం పెద్దమ్మ దేవతకు బోనాల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు పచ్చటితోరణాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లాలనాయక్ సందర్శించి స్థానిక నాయకులతో కలిసి పెద్దమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాండకు చెందిన మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శర్మన్ నాయక్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# సూర్యగిరి ఎల్లమ్మబోనాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు3): శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల గోడ పత్రికను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ...బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, మన ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి అని తెలిపారు.కార్యక్రమంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ రెడ్డిగల్ల రత్నం,తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు జె లక్ష్మయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ రెడ్డిగల్ల సుమన్,మాజీ సర్పంచ్ బాట సురేష్,లింగం సురేష్,ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు (విద్యార్థి) అదృశం..

### కనబడితే చెన్గోముల్ పిఎస్ కు సమాచారం ఇవ్వండి : ఎస్సై భరత్ కుమార్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): పూడూర్ మండల పరిధిలో ని మన్నెగూడ సమీపంలో గల కేశవరెడ్డి స్కూల్ నుండి ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ముక్త వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ కేశవరెడ్డి పాఠశాలలో 7వ, తరగతి చదువుతున్నట్లు తెలిపారు.శనివారం తేదీ 2 ఆగస్టు 2025 రోజున సాయంత్రం 6 గంటలకు పాఠశాలలో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థి కుటుంబ సభ్యులకు ఇంటికి సమాచారం ఇవ్వటం ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు చెప్పారు.ఎక్కడైనా ఈ బాలుడు కనిపిస్తే చెన్గోముల్ పోలీస్ స్టేషన్ కు /96768 54461 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.